జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 25 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5

## ఆర్టీసీ కార్మికుల ను నిర్లక్ష్యం చేస్తే... ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదు

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బెజవాడ రవి



**మధిర ప్రజా జ్యోతి** ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని పలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఆర్టీసీ కార్మికులు

మిగతా 2 లో...



# ప్రజా దర్బార్ ను సద్వినియోగం చేసుకోవాలి.

- ఏర్పాట్లు ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, డీపీవో, జడ్పీ సీఈవో.

**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సొంత నియోజకవర్గంలో శనివారం నుంచి ప్రజాదర్బార్ ను నిర్వహించనున్నారు. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం లో తొలి కార్యక్రమం ను లాంచనంగా ప్రారంభించనున్నారు. ప్రజల ముంగిట కు అన్ని శాఖల అధికారులను తీసుకొస్తున్నారు. ఎటువంటి ప్రజా సమస్యకైనా తక్షణ పరిష్కారం చేసేందుకు శాఖల వారీగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులను ఆహ్వానిస్తున్నారు. రాయగూడెం క్లస్టర్ లో ఆజయతండా, రాయగూడెం, చెరువుమాధారం, మంగాపురంతండా, అప్పలనరసింహాపురం, బుద్దారం, కట్టుకాచారాం, కొంగర, రాజారాంపేట, బైరవునిపల్లి పంచాయతీ లకు సంబంధించిన ప్రజలు ఈ పరజా దర్బార్ లో పాల్గొనున్నారు. రెవిన్యూ భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్కార్డులు, స్థానిక మౌళిక సదుపాయాల గురించి ఏ సమస్య కు సంబంధించినదైనా వినతి పత్రాలను స్వీకరించనున్నారు. ఏర్పాట్లు ను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు,

మిగతా 2 లో...

## విద్యార్థుల భద్రతే మా లక్ష్యం

- జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాసరావు



**సత్తుపల్లి ఏప్రిల్24 (ప్రజా జ్యోతి )** ఖమ్మం జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన బడి బస్సులను పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలతో నిర్వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జే.ఎన్. శ్రీనివాసరావు సూచించారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (టిఆర్ ఎస్ ఎం ఎ ) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభమయ్యే ముందు, మే 15వ తేదీ తర్వాత బడి బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈలోగా అన్ని వాహనాలకు అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేసి

మిగతా 2 లో...

## అన్నదాతల ప్రాణాల కాపాడేందుకు కిసాన్ మిత్ర “చఢీ” అత్యాధునిక పరికరాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

- రైతులు పాము కాటుకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** దేశవ్యాప్తంగా రైతన్నలు పాముకాటుకు గురై లక్షలాది మంది ప్రాణాలను కోల్పోయారు. పాము కాటుకు గురై రైతులు మృత్యువాత పడకుండా కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక పరికరాన్ని రూపొందించింది. ఈ అత్యాధునిక పరికరాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ అధ్యాధునిక "కిసాన్ మిత్ర చడి" పరికరాన్ని దేశ రాజధాని ఢిల్లీలో ఆవిష్కరించారు. కిసాన్ మిత్రా చడి పరికరాన్ని రైతులు తమ వ్యవసాయ పొలంలోకి వారి వెంట తీసుకువెళ్లి చడీ కి ఉన్న బటన్ ను నొక్కాల్సి ఉంటుంది. చడీ కి ఉన్న బటన్ నొక్కగానే ఆ కర్ర తన పనిని ప్రారంభిస్తుంది. రైతు ఉన్న స్థలం నుంచి దాదాపు 15 లీటర్ల నుంచి 20 మీటర్ల భూమి లోపల ఉన్న విష సర్పాలు క్రిమి, కీటకాలను అది వెంటనే గుర్తిస్తుంది. వెంటనే రైతు చేతిలో ఉన్న

మిగతా 2 లో...

## అక్రమ నల్లబెల్లం పట్టివేత...

- బొమ్మిశెట్టి శ్రీనివాస్ పై కేసు నమోదు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లో బొమ్మిశెట్టి శ్రీనివాస్ అనే వ్యక్తి నల్లబెల్లం తయారీ చేసి గుడుంబా తయారీదారులకు విక్రయిస్తున్నాడని కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. టాస్క్ ఫోర్స్ బృందం, నేలకొండపల్లి సిబ్బంది తో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. మండలం లోని కోనాయిగూడెం లో నల్లబెల్లం అక్రమ రవాణా జరుగుతున్న విషయం ను తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు శుక్రవారం రాత్రి దాడులు చేశారు. గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా నల్లబెల్లం ను తయారు చేసి గుడుంబా తయారీదారులకు విక్రయిస్తున్నట్లు

మిగతా 2 లో...

# అన్నదాతల ప్రాణాల కాపాడేందుకు కిసాన్ మిత్ర "చఢీ" అత్యాధునిక పరికరాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.

(మొదటి పేజీ తరువాయి...)

ఈ కర్ర వైబ్రేట్ ను ప్రారంభిస్తుంది. అప్రమత్తమైన రైతు పరిసర ప్రాంతాలలో పాములు, క్రిమి, కీటకాలు ఉన్నాయని గుర్తించి వెంటనే అప్రమత్తమవుతారు. ఈ కిసాన్ మిత్ర చెడి కర్రతో రైతులు తమ విలువైన ప్రాణాలను పాముల బారిన పడకుండా కాపాడుకోవచ్చని ఈ అత్యాధునిక పరికరాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది ఈ పరికరంతో దేశవ్యాప్తంగా పాము కాటుకు గురి కాకుండా రైతులు అప్రమత్తవ్వడమే కాక ఈ పరికరాన్ని రూపొందించిన మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. త్వరలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా రైతులకు అందజేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

## ప్రజా దర్బార్ ను సద్వినియోగం చేసుకోవాలి.



(మొదటి పేజీ తరువాయి...)

సీఈవో శ్రీనివాసరెడ్డి లు పరిశీలించారు. తొలుత రాయగూడెం లో దర్బార్ జరిగే ప్రదేశం ను పరిశీలించారు. ఏర్పాట్లు గురించి చర్చించారు. వసతులు గురించి ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వేసవి తీవ్రత ఉన్నందున్న మజ్జిగ, చల్లని తాగునీటిని అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. దర్బార్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

రోడ్డు ప్రయాణానికి అనుకూలంగా ఉంచాలని యాజమాన్యాలకు సూచించారు. బ్రేకులు, టైర్లు, లైట్లు వంటి భద్రతా ప్రమాణాలు సరిగా లేని బస్సులను నడిపితే వాటిని సీజ్ చేయడంతో పాటు,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అనుభవజ్ఞులైన డ్రైవర్లను నియమించుకోవాలని, వారి పనితీరుపై యాజమాన్యాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ ఎం ఎ (ట్రస్మా) జిల్లా నాయకులు గుర్రం కాంతారావు, నాయుడు వెంకటేశ్వరరావు, ఎలిశెట్టి నాసరయ్య తదితరులు, జిల్లాలోని వివిధ డివిజన్ల ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారిని ఘనంగా సత్కరించారు.

## అక్రమ నల్లబెల్లం పట్టివేత...



(మొదటి పేజీ తరువాయి...)

విచారణ లో తెలటంతో అతని పై కేసు నమోదు చేసి 1,944 కిలోల నల్లబెల్లం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఎస్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు...అక్రమ మద్యం తయారీకి సహకరించే వారి పై. నల్లబెల్లం నిల్వలు, రవాణా మరియు విక్రయాల పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో డీటీఎఫ్ సీఐ కరుణ శ్రీ, నేలకొండపల్లి సీఐ రమేష్, ఎస్సై లత లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రభుత్వ వైద్యులు ఎండి అనిల్ కుమార్



**మధిర ప్రజా జ్యోతి** ఎండలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న దశలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర ప్రభుత్వ వైద్యులు ఎండి . కనకపుడి అనిల్ కుమార్ సూచించారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదవు తున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని తెలిపారు. ఒకవేళ తప్పనిసరిగా వెళ్ళవలసివస్తే తలకు టోపీ, ముఖానికి రుమాలు కట్టుకోవాలని, వేసవిలో తగినంత నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్స్, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలని, వడదెబ్బ లక్షణాలైన కళ్ళు తిరగడం, వాంతులు, అలసట, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి వాటిని గుర్తించి వెంటనే వారికి ఓఆర్ఎస్ ద్రావణం ఇప్పించాలని తెలిపారు. ఆరోగ్యం మెరుగుపడకపోతే మెరుగైన చికిత్స కోసం మధిర ఎన్జీవోస్ కాలనీలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ కేంద్రాలలో ఆరోగ్య ఉప కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని ఓ ప్రకటనలో తెలిపారు.

## పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు
- మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వర రావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్
- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి హాజరైన నాయకులు



**బోనకల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సిఫార్సులతో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు నల్లమోతు తిరుపతిరావు పద్మ దంపతుల నూతన గృహప్రవేశానికి మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ హాజరయ్యారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల భాగంలో భాగంగా త్వరగా ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అభినందించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ... పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ముందు ముందు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు, సీతానగరం సర్పంచ్ కొమ్ముగిరి బిక్షం, మాజీ ఉపసర్పంచ్ మేకల శరత్, గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి చదువుకోరకు ఆర్థిక సహాయం అందించిన భూక్య సురేష్ నాయక్...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** పేద కుటుంబానికి చెందిన విద్యార్థి చదువుకు అండగా నిలుస్తూ భూక్య సురేష్ నాయక్ ఆర్థిక సహాయం అందించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థి పరిస్థితిని తెలుసుకున్న సురేష్ నాయక్, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తన వంతుగా 15000 రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువు ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ విద్యను ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థికి అందించిన ఈ సహాయం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా సురేష్ నాయక్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల ను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదు

(మొదటి పేజీ తరువాయి...)

సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవికుమార్ యగంళ ఆనందరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు మధిర ఆర్టీసీ డిపో వద్ద జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు వారు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చూపిద్దని రెండు సంవత్సరాల నుంచి ఆర్టీసీ కార్మికులు ఎదురుచూస్తున్న పరిష్కారం చూపుకోవటంతో కార్మికులు ఆందోళన బాటకు దారి తీసింది వారు పేర్కొన్నారు ఇదే పరిస్థితి కొనసాగితే సకల ఉద్యోగులు మరో సకల జనుల సమ్మెకు సిద్ధమవుతారని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు తక్షణమే ఆర్టీసీ కార్మికుల తో చర్చించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజల ఉద్యోగుల నమ్మకం తగ్గిందని వారు గుర్తు చేశారు గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరించిన తీరు ఆ ప్రభుత్వానికి ఏం జరిగిందో గుర్తుంచుకోవాలని వారు తెలిపారు ఆర్టీసీ కార్మికులు లేకుండా ఆర్టీసీ నడిపించే ప్రయత్నం సరి అయింది కాదని వారు పేర్కొన్నారు సమస్యను పరిష్కరించి ఆర్టీసీ సౌకర్యం ప్రజలకు అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకొని ఇప్పటికే అనేక రంగాల ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాటకు సమాయుత్వం అవుతున్నారని వారు అన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

- ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు...
- ముద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు...
- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి హాజరైన నాయకులు...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ 9వ డివిజన్ లో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల నూతన గృహప్రవేశానికి ముద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు హాజరయ్యారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల భాగంలో భాగంగా త్వరగా ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అభినందించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ... పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ముందు ముందు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చప్పిడి గోవిందరావు, కందుకూరి వెంకటనారాయణ, సంఘాని వెంకటేష్, పెళ్లూరిబాబు కార్యకర్తలు ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు తక్షణమే ఇవ్వాలి

- **బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 24. ప్రజా జ్యోతి :** నేలకొండపల్లి మండల పరిధిలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లును తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలని బిఎస్పి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. జీతభత్యం లేని విధులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా అహర్నిశలు కృషి చేస్తున్న విలేకరుల పాత్ర ఈ సమాజంలో ఎంతో ఘనీయమైనదని కొనియాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తాము అన్న మాట నీటి మూట లాగా మిగిలి పోయిందన్నారు. సమాజంలో విలేకరిగా బాధ్యతగా పనిచేస్తున్న వారికి వారి వారి సంస్థల నుండి జీతభత్యాలు కూడా ఏమీ లేకపోగా కనీసం ప్రభుత్వం నుండి ఏదో సహాయం అందుతుందన్న ఆశ కూడా అందనిద్రాక్ష పుల్లన అన్నచందంగా మారిందన్నారు. ఎంతో మంది జర్నలిస్టులు కుటుంబాలను పనంగా పెట్టి జర్నలిస్టు వృత్తిలో కొన సాగుతున్నారని, అటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఏ రకమైన చేయూత లేక వారి పరిస్థితి దయనీయంగా, మారిందని వారికి తక్షణమే ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, కనీసం వారికి నిలువ నీడ కోసం జర్నలిస్టుల కుటుంబాలకు భరోసగా కనీస నివాసం కోసం ఇండ్ల స్థలాలు ఇండ్లును తక్షణమే మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు యాదవ్ కి బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు వినతి పత్రం అందజేశారు.

## సత్తుపల్లి లో 3వ రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె

- **ఆర్టీసీ అమరవీరుడు శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్**
- **వేసవి వేడికి స్పృహ తప్పి పడిపోయిన మహిళా కండక్టర్**



**సత్తుపల్లి ఏప్రిల్24(ప్రజా జ్యోతి)**సత్తుపల్లి ఆర్టీసీ జెఎసి ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె కార్యాచరణలో భాగంగాశుక్రవారం రోజు సత్తుపల్లి డిపోలో ఆర్టీసీ అమరవీరుడు నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ మౌనం పాటించారు ఆర్టీసీ కార్మికులు.అనంతరం డ్రైవర్ శంకర్ గౌడ్ కు సంఘీభావం గా సత్తుపల్లి ఆర్టీసీ డిపో సిబ్బంది తో సత్తుపల్లి పట్టణంలో బస్టాండ్ సెంటర్ నుండి పాత సెంటర్ వరకు మౌనంగా రోడ్ ప్రదర్శన (ర్యాలీ) నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఆర్టీసీ అమరవీరుడు శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బిఆర్ ఎస్. సిపియం,సిపిఐ అనుబంధ పార్టీ లు, బీజేపీ, జనసేన మరియు టీడీపీ పార్టీ పార్టీనిధులు డిపోలో సమ్మె కి మద్దతుగా వచ్చి సంఘీభావం తెలపడం జరిగింది. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు సత్తుపల్లి ఆర్టీసీ డిపో జెఎసి ని కలిసి సమ్మె కి మద్దతు ఇస్తూ సమ్మె గురించి కార్మికుల హక్కుల గురించి మాట్లాడటం జరిగింది.

### ››› ఎండకు తాళలేక సొమ్మసిల్లి పడిపోయిన మహిళా కండక్టర్

ఆర్టీసీ అమరవీరుడు శంకర్ గౌడ్ మృతికి సత్తుపల్లి పట్టణంలో ఆర్టీసీ కార్మికులు మౌన ప్రదర్శన చేపట్టడం జరిగింది ఐతే ఎం జానకి అనే మహిళా కండక్టర్ ఎండకు తాళలేక స్పృహ తప్పి పడిపోవడంతో వెంటనే అప్రమత్తమైన ఆర్టీసీ కార్మికులు ఆమెకు ప్రాధమిక చికిత్స కోసం తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి. మల్లికార్జున్, బి. రాంబాబు, కె. ఎస్. రావు, జి. సతీష్, పి. రాఘవులు, యాప్. దొరబాబు, డి. కృష్ణ, డిఎంకె. రావు, యం. ముత్తయ్య, యంయన్. భూషణం, యం. జానకి, యాప్. యన్‌కుమార్, యస్. యస్ రావు, యాప్. ఆర్ పి. రావు, డి. యాదగిరి, టిఎస్. రావు,సిపియం,బిఆర్ ఎస్, టిటిడిపి సిపిఐ జనసేన బిజెపి నాయకులు,పలు స్వచ్ఛందసంస్థలు,ఉద్యోగసంఘాలు,తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, డివిజన్ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సత్తుపల్లి అధ్యక్షుడు వైకుంఠరావు, శర్మ, రమేష్ ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలకు పరిష్కారం నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం





**చింతకాని ఏప్రిల్ 24ప్రజా జ్యోతి ప్రతినిధి :**నాగులవంచ, కోదుమూరు, చింతకాని గ్రామాల్లో మూడు 100 కెవీ ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఒక బ్రేకర్‌ను, అలాగే గాంధీ నగర్ లో రెండు సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను మత్కేపల్లి ఎఎమ్ సి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యు త్ శాఖ డీఈ శ్రీనివాసరావు, ఏడీఈ ఆనందకుమార్, ఏఈ చావా శ్రీధర్, ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, విద్యుత్ శాఖ సిబ్బంది రమేశ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ముఖ్య అతిధిగా అంబటి



**చింతకాని ఏప్రిల్ 24ప్రజా జ్యోతి ప్రతినిధి :**తిమ్మినేనిపాలెం గ్రామంలో తెల్లగొర్ల ముత్తయ్య – లక్ష్మీ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మత్కేపల్లి ఎఎమ్ సి చైర్మన్ & మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లు ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం అని రాష్ట్ర ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వేగంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసిన ముత్తయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ నబీ, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి, గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఓర్సు వీరభద్రం, తిరుమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వీరయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ ఆళ్ల శ్రీనివాస్ రావు, తిమ్మినేనిపాలెం గ్రామ మాజీ ఉప సర్పంచ్ నరేష్ బాబు, గ్రామ కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, బద్రి కసీ గార్లు పాల్గొన్నారు.

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**కారేపల్లి, ఎప్రిల్ 24, ప్రజా జ్యోతి :**మొక్కజొన్న కొనుగులు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు సింగరేణి మండల మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తో పాటు సింగరేణి మండలంలో ఒక్క కొనుగోలు కేంద్రం ఉండటం వలన మొక్కజొన్న కొనుగోళ్లలో తీవ్ర ఆలస్యం జరుగుతుండటంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన విమర్శించారు. కొనుగోలు కేంద్రాల సరైన ఏర్పాటు లేకపోవడం, మద్దతు ధర అందకపోవడంతో రైతులు దళారుల చేతిలో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల నాయకులతో పాటు పుట్ట నాగేశ్వరరావు, ప్రసాద్,ఉండేటి రామారావు,కొప్పుల రామ కృష్ణ, బైరుమళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం



**చింతకాని ఏప్రిల్ 24ప్రజా జ్యోతి ప్రతినిధి :**లచ్చగూడెం గ్రామంలో అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు – మరియమ్మ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరావు, గ్రామ సర్పంచ్ కొప్పుల రజని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు వెంకటేశ్వర్లు మరియమ్మ దంపతులకు శుభాకాంక్షాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందేల నాగార్జున, మేకపోతుల రేవతి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తాళ్ళ రామారావు, చక్కల వాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అప్పన పద్మ, కొర్లపాటి గురవయ్య, మండల నాయకులు కన్నెబోయిన గోపి, ఓర్సు వీరభద్రం, గ్రామ కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి నాగేశ్వరరావు, అమర్లపుడి నాగేశ్వరరావు, బోయిన రామారావు, గొడుగు అవినాష్, శ్రీరాములు నాగేశ్వరరావు, మేకపోతుల శివ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృదే ముఖ్య లక్ష్యం

- **సర్పంచ్ ప్రవీణ్.**

**కారేపల్లి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ లో శుక్రవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవము పునస్కరించుకొని సర్పంచ్ దండు ప్రవీణ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించటం జరిగింది.ఈ సమావేశం లో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి బి.కృష్ణవేణి మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్య నీటిని వృధా చేయవద్దు, ప్రతి పైపు కనెక్షన్ కి ట్యాప్ విధిగా పెట్టుకోవాలి , వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి,గ్రామ పంచాయతీ పలు అభివృధి పనుల గురించి చర్చించటం జరిగింది. గ్రామ పంచాయతీలు దేశానికి పట్టు కొమ్మలు అని వర్ణించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వాంకుడోత్ రమేష్, అజ్మీరా మమత,వాంకుడోత్ సురా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా



**కల్లూరు ఏప్రిల్ 24 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా చంద్రుపట్ల గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం కల్లూరు పట్టణం ఖాన్ పేటలో మేడి రామకృష్ణ–లక్ష్మి దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారు. నూతన వధూవరులు గోపి–సోనీ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మండలం, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సర్పంచ్ పొదిలి



**సత్తుపల్లి ఏప్రిల్24(ప్రజా జ్యోతి )**జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో సర్పంచ్ పొదిలి మారేశ్వర రావు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేసి,పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎండాకాల దృశ్య నీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా సత్యసాయి బాబా వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు బియ్యం,నిత్యవసర సరుకులు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా ట్రస్టు ద్వారా ఈ నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయమని, నిరుపేదలకు ఇవి ఎంతగానో ఉపయోగ పడతాయని,సాయి బాబా ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## సమస్యలు లేని గ్రామంగా గంగారాన్ని తీర్చిదిద్దుతాను... మధుబాబు



**సత్తుపల్లి ఏప్రిల్24(ప్రజా జ్యోతి)**గంగారం గ్రామంలో జలగం నగర్ లో నీటి సమస్య ఉన్నదని మధుబాబు యూత్ సభ్యులు అభివృద్ధి ప్రదాత,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) దృష్టికి యూత్ సభ్యులు నీటి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే జెసిబి సహాయంతో, నీటి సమస్య ఉన్న ఏరియా లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించి,పైపులైను పనులను ప్రారంభించారు. జలగం నగర్ 1,2 లో ఇక నీటి సమస్య లేకుండా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గంగారం గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని, నా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాల కాపాడుకుంటానని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా నాకు తెలియజేయాలని, వెంటనే పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చి,పనులను ప్రారంభించారు. ఈ విధంగా సేవలు చేయడం పట్ల గంగారం గ్రామ ప్రజలు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు రైతుల పక్షన మాట్లాడే అర్హత లేదు..

- **ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు..**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** : ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఘాటుగా విమర్శించారు ... బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు..మీకు రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో పండనంతా విధంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం వరి,మొక్కజొన్న పండడం హర్షనీయమన్నారు..రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు..



దానికి తక్కట్టుగానే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు..రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కోనుగోలు చేస్తామన్నారు..వీరు మోసలి కన్నీరు కారుస్తూ, సానుభూతిని తెలియజేయనవసరం లేదని హెచ్చరించారు..రైతులు



అంత యార్డ్ లలో బస్తాలను కాటాలు వేసుకునే పనుల్లో ఉన్నారు..రైతులకు అవసరం ఉన్న చోట కోనుగోలు కేంద్రాలను తెరిచి,ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం సృష్టమైన ఆదేశాలు జారీ చేసింది అని పేర్కొన్నారు.. ప్రభుత్వానికి ఎంత కష్టమైన,నష్టమైనా భారించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు,తుమ్మల నాగేశ్వరరావు గారు,పోంగులేటి శ్రీనివాసరెడ్డి గారు సృష్టమైన ఆదేశాలు ఇచ్చారు..ఇప్పటికే మూఫై కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.. ఇంకా అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు.ఇప్పటికే 50వేల మెట్రిక్ టన్నులు కోనుగోలు కేంద్రాల ద్వారా కోనుగోలు చేయడం జరిగిందని తెలిపారు..ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు..

## జనాభా గణన ను పకడ్బందీగా నిర్వహించాలి

- **బోనకల్ తహసిల్దార్ మద్దెల రమాదేవి**
- **బోనకల్ రైతు వేదికలో జనాభా గణన పై ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించిన తాహసిల్దార్**




**బోనకల్, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి ):**జనాభా గణనను పకడ్బందీగా నిర్వహించాలని బోనకల్ తాహసిల్దార్ మద్దెల రమాదేవి అన్నారు. అధికారులు మొదట చేపట్టే ఇండ్లు, జనాభా గణనను ప్రజలు ఇష్టం మేరకు ఇచ్చే సమాచారంతో పకడ్బందీగా చేయాలని, జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా మొదట ఇండ్ల గణన, జనాభా గణన పూర్తి డిజిటలైజేషన్లో చేపట్టడం జరుగుతుందనీ తెలియజేశారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి మాస్టర్ ట్రైనర్లు చెప్పిన ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలనీ తెలిపారు. జనాభా గణన చేసే సమయంలో బయట వ్యక్తుల ప్రమేయం ఉండొద్దన్నారు. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా గణన జాబితా కార్యచరణ ప్రకారం పకడ్బందీగా ఉండాలన్నారు. శుక్రవారం బోనకల్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన జనాభా గణన సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో సిబ్బందికి తాహసిల్దార్ రమాదేవి అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్ టి. రత్న కుమార్, విశ్వనాథం ఏ ఎస్ ఓ, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యయు లు పాల్గొన్నారు.

## గోకవరం సర్పంచ్ నిరాహార దీక్ష

- **ధాన్యం కొనుగోలు చేపట్టేవరకు పోరాటం**



**కల్లూరు, ఏప్రిల్ 24: ప్రజా జ్యోతి** కల్లూరు మండలం గోకవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సర్పంచ్ గూగులోతు శ్రీను రైతులతో కలిసి నిరాహార దీక్షకు దిగారు. అధికారులు దిగొచ్చి ధాన్యం కొనుగోలు చేసేంత వరకు దీక్ష విరమించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గత 20 రోజుల క్రితం ధాన్యం కొనుగోలు యార్డు ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కాటా వేయలేదని సర్పంచ్ శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని కోసి ఆరబెట్టి 40 రోజులు దాటుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అద్దెకు తెచ్చిన పట్టాలకు అద్దె కట్టే పరిస్థితిలో రైతులు లేరు. వరి కోత మిషన్లకు డబ్బులు చెల్లించలేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఏవో గానీ, పై అధికారులు గానీ ఎవరూ స్పందించడం లేదు. రైతుల బాధలు ఎవరికీ పట్టడం లేదు" అని ఆయన వాపోయారు. సంబంధిత ఏఓ, ఎమ్మార్వో, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని తెలిపారు. తనకు సొంతంగా ధాన్యం లేకపోయినా గ్రామ రైతుల పక్షాన నిలబడి పోరాడతానని సర్పంచ్ శ్రీను ప్రకటించారు. సొసైటీ యార్డులో చేపట్టిన ఈ నిరాహార దీక్షకు గ్రామ రైతులు మద్దతు తెలుపుతున్నారు. రైతులకు న్యాయం జరిగి, ధాన్యం కొనుగోలు మొదలయ్యే వరకు తమ పోరాటం ఆగదని ఆయన తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మారుతి రాము, సంపసాల కిషోర్, రాజేష్ మాయరి, గుగులోతు శ్రీను మహిళలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముందస్తు అరెస్ట్

**కారేపల్లి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని శుక్రవారం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా నర్సంపేటలో ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన నేపథ్యంలో పెద్ది సుదర్శన్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశముందనే నెపంతో ఆయనను అరెస్ట్ చేయగా అక్కడి ఏసీపీ రవీందర్ రెడ్డి స్వయంగా తన వాహనంలో నర్సంపేట నుండి నెక్కొండ, తొర్రురు, ఖమ్మం మీదుగా కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు ఉన్నారు. కాగా సింగరేణి మండలం బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి వంక్ డోత్ జగన్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, కొత్త తండా సర్పంచ్ ధారావత్ మంగీలాల్, లకావత్ రాము, గంగరబోయిన మురళి, డోంకేన



రవీందర్ పప్పుల నిర్మల సోమందర నాగరాజు కాంట్రాక్టర్ రామదాసు ల తో పాటు పలువురు నాయకులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని కలిసి పరామర్శించారు.



# మే 11 నుంచి కల్లూరు మండలంలో జనగణన సర్వే

- ప్రజలు సహకరించాలి తహసీల్దార్ బ్రహ్మేశ్వర రావు



**కల్లూరు, ఏప్రిల్ 24 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలో 2011 సంవత్సరం తర్వాత 2026-2027 భారత జనగణ సమగ్ర సర్వేలో భాగంగా కల్లూరు మండలంలో మే 11వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఇంటింటి జనాభా లెక్కలు సేకరించనున్నట్లు తహసీల్దార్ బ్రహ్మేశ్వరరావు ప్రకటించారు. శుక్రవారం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనగణ సర్వే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సర్వే విధుల్లో పాల్గొనే సూపర్‌వైజర్లు, ట్రైనర్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు దశల్లో, మూడు భాగాలుగా శిక్షణ ఇస్తామని తెలిపారు. నియమించిన సిబ్బంది అందరూ శిక్షణకు తప్పక హాజరుకావాలని సూచించారు. మే 11 నుంచి మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తారని చెప్పారు. కుటుంబాల వివరాలు, సభ్యుల సంఖ్య, పిల్లల సమాచారాన్ని సర్వేలో ఖచ్చితంగా నమోదు చేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జనగణ సర్వే దేశ పురోగతికి చాలా ముఖ్యమని, సరైన సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి కర్తవ్యమని తహసీల్దార్ గుర్తు చేశారు. కాబట్టి సర్వే బృందాలకు ప్రజలందరూ పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ పొట్టు మధు, సత్యం ఏఎస్ఓ లు కవిత సెల్ఫ్ డీలింగ్ అసిస్టెంట్ గోపాల్ రావు, టెక్నికల్ అసిస్టెంట్ ఉబ్బన నరేంద్ర, శిక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా సాయిరాం హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం విజయవంతం..

- ప్రతి ఒక్కరూ ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలి...
- మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు...
- గ్రామాలన్నీ సంపూర్ణ ఆరోగ్య గ్రామాలుగా ఉండాలి.... డాక్టర్ సునీల్ కుమార్ జంగాల...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** గ్రామాలన్నీ సంపూర్ణ ఆరోగ్య గ్రామాలుగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని లక్ష్యంతోటే కాళ్ల ఫౌండేషన్ మరియు జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా సాయిరాం హాస్పిటల్స్ డాక్టర్ సునీల్ కుమార్ జంగాల, వారి ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ 9వ డివిజన్ పరిధి వెంకటగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిపి,షుగర్, గ్యాస్ట్రో, లివర్, కంటి పరీక్షలు, జనరల్ చెకప్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ సాయిరాం హాస్పిటల్స్ వారి సహకారంతోనే ఈరోజు ఉచిత క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలల నుండి ఆరు నెలల మధ్య కాలంలో వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. సాయిరాం హాస్పిటల్ ప్రజలకు అనుభవజ్ఞులైన వైద్యులచే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందుతుందని అన్నారు. హాస్పటల్లో అత్యవసర సేవలు, ల్యాబ్ పరీక్షలు, స్కానింగ్ సదుపాయాలు అందుబాటులో ఉండడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, అని అన్నారు. సాయిరాం హాస్పిటల్ ప్రజల ఆరోగ్యానికి నమ్మకమైన కేంద్రంగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శ్రావణి, డాక్టర్ రేణుక, డాక్టర్ భరత్, హాస్పటల్ సిబ్బంది మరియు 9వ డివిజన్ కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ, 13వ డివిజన్ కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చప్పిడి గోవిందరావు, కందుకూరు వెంకటనారాయణ, సంఘాని వెంకటేష్, గోగుల శ్రీనివాసరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పాత్రికేయుల సమావేశం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరి గిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఒకప్పుడు అనేక ఆర్థిక,పరిపాలన ఇబ్బందులు ఎదుర్కొన్న టి జి ఎస్ ఆర్ టి సి ఈరోజు ప్రభుత్వ సహకారం,కార్మికుల అంకిత భావం,కష్టపడే నైజం వల్ల ఒక బలమైన రవాణా వ్యవస్థగా తిరి 7ఎదిగినదనియన్నారు.ముఖ్యంగా ఆర్ టి సి కార్మికులు సంయమనం పాటించాలని,ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదని,ఆత్మహత్యకు పాల్పడిన శంకర్ గౌడ్ కు ప్రగాఢ సంతాపం తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అవాకులు చెవాకులు పేలుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవినీతి,కబ్జాలకు నీవే బ్రాండ్ అంబాసిడర్ వని,ఊసరవెల్లిలా పార్టీలు మారే చరిత్ర నీదేనని హేళన చేశారు.ఇంతటి నీచ చరిత్ర కలిగిన నీకు గత దశాబ్దాల కాలంగా మచ్చ లేని నాయకులైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి లను విమర్శించే స్థాయి నీది కాదని, విజ్ఞత గల ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.మీకు రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో పండనంతా విధంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం వరి,మొక్కజొన్న పండడం హర్షనీయమన్నారు..రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.రైతులు అంత యార్డ్ లలో బస్తా లను కాటాలు వేసుకునే పనుల్లో ఉన్నారు.రైతులకు అవసరం ఉన్న చోట కోనుగోలు కేంద్రాలను తెరిచి,ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది అని పేర్కొన్నారు..ప్రభుత్వానికి ఎంత కష్టమైన,నష్టమైనా భారించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు గారు,పోంగులేటి శ్రీనివాసరెడ్డి గారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు..అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మచ్చలేని జిల్లా మంత్రులను విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య ,నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ ,నగర కమిటీ సభ్యులు పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్, జిల్లా కార్యదర్శులు మూడుమూంతల గంగారాజు యాదవ్,చింతమల్ల రవి, ఫతే అహ్మద్, నగర కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి ఏలూరి శ్రీనివాస్ , నగర కాంగ్రెస్ కమిటి సభ్యులు సంపటం నరసింహారావు,కోనేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపాలెం కందుకూరు గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం చేసిన - మట్టా దయానంద్





**వేంసూరు ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం-కందుకూరు గ్రామంలో మరియు అమ్మపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకట అప్పారెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి,వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించిన గ్రామ పంజాయితీలు



**వేంసూర్ ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి** వేంసూర్ మండలం లో పంజాయితీ రాజ్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా భీమవరం గ్రామపంచాయతీ నందు పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని సర్పంచ్ వంట్ల రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ పంచాయతీరాజ్ మరియు ఓ డి యఫ్ మంచినీటి కార్యక్రమాల గురించి మాట్లాడటం జరిగింది . ఆలాగునే భరణిపాడు గ్రామంలో సర్పంచ్ పరసా ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక సమస్యలపై మాట్లాడటం జరిగింది.

# చర్చి కాంపౌండ్ వంతెన పై ట్రాఫిక్ ఆంక్షలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నగరంలో గల చర్చి కంపౌండ్ వంతెన మరమ్మత్తుల నేపథ్యంలో వన్ వే లో రాకపోకలు కొనసాగుతాయని, కాబట్టి ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.వెంకటగిరి క్రాస్ రోడ్ నుండి భారీ వాహనాలు,లారీలు,ట్రిప్పర్లు,ట్రాక్టర్లు కోదాడ క్రాస్ రోడ్డు, బైపాస్ వైపు మళ్ళించడము జరుగుతుంది.వెంకటగిరి క్రాస్ రోడ్ నుండి చర్చి కాంపౌండ్ వంతెన వైపు వచ్చే కార్లు, ఆటోలు,ద్విచక్ర వాహనాలు కొత్త పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకాష్ నగర్ మీదుగా బోస్ బొమ్మ సెంటర్,గాంధీ చౌక్,పి ఎస్ ఆర్ రోడ్డు ,నయాబజార్ వైపు మళ్ళించడము జరుగుతుంది.చర్చి కాంపౌండ్ నుండి ప్రకాష్ నగర్ వైపు ట్రాఫిక్ ను వన్ వే లో కోనసాగుతాయి.ముదిగొండ నుండి ఖమ్మం వచ్చే ప్రజలకు గమనిక వెంకటగిరి క్రాస్ రోడ్ దగ్గర గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగ ధంసలపురం గ్రీన్ ఫీల్డ్ ఎగ్జిట్ దగ్గర దిగి శ్రీ రామ్ హిల్స్, ముస్తఫా నగర్ మీదుగ ఖమ్మం రాగాలరు.